Certified Mutual Fund Distributor & Financial Consultant



RAMESH MAGULURI

Cell: +91 90193 19694

Services:
- Mutual Funds (SIP/SWP/Lumpsum/Combo Plans/STP/Goal Based Investments)
- Mini PMS
- All Kind of Insurances
- Financial Planning
- Review of Portfolio in Regular intervals
- Handholding until u reach ur financial goals
- Free Consultation

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844

అక్టోబర్ : 23 బుధవారం సంపుటి : 28 సంచిక : 252

# సప్లై ఛానల్ కు గండ్లు ...

## భగత్ సింగ్ కాలనీని చుట్టుముట్టిన నీరు



## భగత్ సింగ్ కాలనీలో కి సప్లై ఛానల్ నీరు

### - ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యంతో అగచాట్లు పడుతున్న కాలనీవాసులు

అగ్ని న్యూస్, మార్కాపురం (అక్టోబర్ 22): మార్కాపురం చెరువుకు నీరు అందించే సప్లై ఛానల్ కు గండి పడింది. దీంతో చెరువు కు చేరాల్సిన నీరు, మార్కాపురం పట్టణం లోని భగత్ సింగ్ కాలనీ చుట్టేసింది.అనూహ్యంగా నీరు కాలనీని చుట్టు ముట్టడం తో స్థానికులు నానా అగచాట్లు పడ్డారు. మండలంలో గత మూడు రోజుల నుంచి కురిసిన వానలకు చెరువుకు నీరు వచ్చే సప్లై ఛానల్ కు గండ్లు పడ్డాయి.దీంతో సమీప భగత్ సింగ్ కాలనీలోకి వరదనీరు చేరి కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు.ఇరిగేషన్ అధికారులకు పలుమార్లు చెప్పినా పట్టి పట్టినట్టు వ్యవహరించడంతో స్థానిక కాలనీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### కనిపించని ఇరిగేషన్ అధికారులు

మార్కాపురం పట్టణంలోని జల వనరుల శాఖ అధికారులు అందుబాటులో లేని వైనం ఆందోళన కలిగిస్తుంది. వర్షాకాలంలో వర్షాలు దంచి కొడుతుండడం చెరువులు, కాలువలు నిండుతుండడంతో ఎక్కడ

2లో

# సభ్యత్వ నమోదు ఉద్యమం ల సాగాలి



### - తెదేపా నియోజకవర్గ ఇన్చార్జి ఎరిక్షన్ బాబు



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (అక్టోబర్ 22): రాష్ట్ర భాగు కోసం రాష్ట్ర ప్రజల భవిషత్తుకై ప్రతి ఇంటిలో సభ్యత్వం నమోదు జరగాలని అందుకు పార్టీ బాధ్యులు పాటుపడాలని యర్రగొండపాలెం నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పిలుపునిచ్చారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం పార్టీ సభ్యత్వ నమోదు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యాక్రమంలో ఎరిక్షన్ బాబు ముఖ్య

2లో

# దొనకొండ విమానాశ్రయ అభివృద్ధి పై దృష్టి సారించండి



కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తో మాట్లాడుతున్న దర్శి ఇన్చార్జి డా. లక్ష్మీ

### మంత్రి రామ్మోహన్ నాయుడు ని కోరిన దర్శి ఇన్చార్జి డాక్టర్ లక్ష్మీ

అగ్ని న్యూస్,దర్శి (అక్టోబర్ 22): దొనకొండ విమానాశ్రయ అభివృద్ధి పై దృష్టి సారించాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు ని, దర్శి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ కోరారు. మంగళగిరి సికే కన్వెన్షన్ లో మంగళవారం జరిగిన డ్రోన్ సమ్మిట్ లో దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమ్మిట్ లో ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుతో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, దొనకొండ విమానాశ్రయం అభివృద్ధిపై చర్చించారు. విమానాశ్రయ నిర్మాణం సాధ్యాసాద్యాలను వివరించారు.ఈ సందర్భంగా దొనకొండ వెనుకబడిన ప్రాంతమని, వలసలను నివారించే లక్ష్యం తో విమానాశ్రయానికి కేటాయించిన 354 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని పారిశ్రామిక వాడగా అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలని డాక్టర్ లక్ష్మి మంత్రి కి వివరించారు. ముఖ్యంగా పౌర విమానయాన అనుబంధ కేంద్రంగా వెనుకబడిన ఈ ప్రాంతాన్ని వినియోగించు కోవాలని, ఈ విధంగా పారిశ్రామిక అభివృద్ధికి తోడ్పాటు అందించి యువతకు ఉపాధి

2లో

## సప్లై ఛానల్ కు గండ్లు ... భగత్ సింగ్ కాలనీని చుట్టుముట్టిన నీరు

మొదటి పేజీ తరువాయి

గండ్లు పడి నీరు ఊర్ల మీద పడుతుందో అని జనం ఆందోళన చెందుతుంటే.. జల వనరుల శాఖ అధికారులు మాత్రం పట్టించుకోకుండా నెల వారి జీతాలు మాత్రం తీసుకుంటున్నారని మార్కాపురం పట్టణ వాసులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. గత ప్రభుత్వంలో పత్తా లేని అధికారులు, కూటమి ప్రభుత్వం లో నైనా సక్రమంగా పని చేయాలని జనం డిమాండ్ చేస్తున్నారు. పాలకులు, ఉన్నతాధికారులు జలవనరుల శాఖ ఇంజనీర్లపై కాస్త దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

## సభ్యత్వ నమోదు ఉద్యమం ల సాగాలి

మొదటి పేజీ తరువాయి

అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఈనెల 26 నుండి మొదలయ్యే సభ్యత్వ నమోదు కార్యక్రమం ఓ ఉద్యమం లాగా సాగాలని జిల్లాలోనే వై పాలెం నియోజక వర్గం మొదటి స్థానంలో ఉండాలని తెలిపారు.ఈ విడత జరిగే సభ్యత్వం నమోదు నామ్ కే వాస్తేగా ఎదో పాలసీ కోసం జరిగేది కాదని , ప్రతి గడపకు ప్రయోజనకరంగా పార్టీ అండ దండలు ఉండే విధంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ చేకూరి సుబ్బయ్య , పట్టణ అధ్యక్షులు షేక్ మస్తాన్ వలి, పుల్లలచెరువు నాయకులు బోగోలు సుబ్బారెడ్డి, బి సి నాయకులు సత్యానారయణ గౌడ్ , ముత్తులూరి మల్లిఖార్జున చారి , కామెపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## గిద్దలూరు పట్టణంలో ట్రాఫిక్

### - చిక్కుల్లో 108 అంబులెన్స్




అగ్ని న్యూస్,గిద్దలూరు (అక్టోబర్ 22): పట్టణంలో రోజురోజుకి ట్రాఫిక్ సమస్య విపరీతంగా పెరిగిపోతుంది. అత్యవసర 108 సేవలకు కూడా ట్రాఫిక్ కష్టాలు తప్పడం లేదు. ఇరుకైన రోడ్లలో ఇష్టారాజ్యంగా ఆర్టీసీ బస్సులను ,వాహనాలను, ఆటోలను రోడ్లపై నిలపడం వలన చివరికి 108 అంబులెన్స్ కు ట్రాఫిక్ లో ఇరుక్కుపోయి కష్టాలు ఏర్పడ్డాయి.సాక్షాత్తు ప్రధాన మంత్రి,ముఖ్య మంత్రులు కూడా ప్రయాణం చేసే సమయంలో అంబులెన్సులు వచ్చినప్పుడు విలువైన సమయాన్ని కూడా ఆపుకొని అంబులెన్స్ లకు దారి ఇచ్చిన సంఘటన కూడా ఉన్నాయి. అధికారులు స్పందించి ట్రాఫిక్ కష్టాల నుంచి తమను విముక్తి కల్పించాలని ప్రజలు కోరుచున్నారు .

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

## దొనకొండ విమానాశ్రయ అభివృద్ధి పై దృష్టి సారించండి

మొదటి పేజీ తరువాయి

కల్పించాలని ఆమె కోరారు. దర్శి ప్రాంత ప్రజల చిరకాలవాంఛగా ఉన్న దొనకొండ ప్రాంత పారిశ్రామిక అభివృద్ధికి మన కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీని అమలు చేసేందుకు కృషి చేయాల్సిన అవసరాన్ని ఆమె వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , ఐటీ శాఖ మంత్రి లోకేష్,ఈ మేరకు దర్శి ప్రాంత ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా దొనకొండ పారిశ్రామిక వాడ అభివృద్ధికి మాట ఇచ్చారని ఆమె వివరించారు. ఇప్పటికే ఈ ప్రాంతాన్ని అధికారులతో సమీక్షించి, ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాస రెడ్డి తో పరిశీలించి ఈ ప్రాంతా అభివృద్ధికి ప్రభుత్వపరంగా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించడం జరిగిందన్నారు. వెనుకబడిన దొనకొండ ప్రాంతం నుండి ప్రతి ఏడాది వందలాది మంది హైదరాబాద్, బెంగళూరు చెన్నై వలసలు వెళ్లి ఉపాధి పొందుతున్నారని వారికి జీవనోపాధి కల్పించే లక్ష్యంగా పారిశ్రామిక అభివృద్ధి అవసరమని అందుకు మీవంతు సహకారం అందించాలని కోరారు. దొనకొండ లో విమానాశ్రయ ప్రాంతానికి కేటాయించిన స్థలాన్ని అనుబంధ వర్క్ షాప్ గా వినియోగించుకొని పారిశ్రామిక అభివృద్ధికి తోడ్పాటు ఇవ్వాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన రామ్మోహన్ నాయుడు, దీనికి సంబంధించిన సంపూర్ణ నివేదికతో అధికారులతో కలిసి రావాలని కోరారు. మన కూటమి ప్రజా ప్రభుత్వంలో ప్రజల అవసరాలు తీర్చేలక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని ఆయన వివరించారు.ఆంధ్ర రాష్ట్రంలో వెనుకబడిన ప్రకాశం వంటి జిల్లాల అభివృద్ధికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిధులను కూడా కేటాయించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. దొనకొండ ప్రాంత అభివృద్ధికి పౌర విమానయాన శాఖ మంత్రిగా ఎలా చేస్తే బాగుంటుంది,ఆ ప్రాంతానికి ఆప్రాంత ప్రజలకు మేలు జరుగుతుందో అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుందామని, త్వరలో ఇందుకు సంబంధించిన సమావేశాన్ని నిర్వహిద్దామని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి కి మంత్రి రామ్మోహన్ నాయుడు హామీ ఇచ్చారు.దీనిపై డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ మాట్లాడుతూ దొనకొండ ప్రాంత పారిశ్రామిక అభివృద్ధికి వలసలు నివారించే లక్ష్యంగా యువతకు ఉపాధి అవకాశాలు పెంచే విధంగా మంత్రి సానుకూలంగా మాట్లాడడం దర్శి ప్రాంత ప్రజల తరపున ఆయనకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఇది ఒక తొలి ప్రయత్నంగా ఆమె పేర్కొన్నారు, త్వరలో ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి తో కలిసి మంత్రి రామ్మోహన్ నాయుడుతో, దొనకొండ ప్రాంత పారిశ్రామిక వాడను ముందుకు తీసుకువెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి స్పష్టం చేశారు.



## ఆర్టీసీ డ్రైవర్ పై ప్రైవేట్ బస్సుల డ్రైవర్లు దాడి

అగ్ని న్యూస్,పొదిలి(అక్టోబర్ 22) పొదిలి కి చెందిన హైదరాబాద్ వెళ్లే ఆర్టీసీ బస్సు డ్రైవర్ ను కురిచేడు దగ్గర సుమారు పది ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు డ్రైవర్లు చితక బాదారు.ప్రైవేటు బస్సులకు, పొదిలి కి చెందిన హైదరాబాద్ వెళ్లే ఆర్టీసీ బస్ సైడ్ ఇవ్వలేదనే కోపంతో డ్రైవర్ పై దాడి చేసినట్లు సమాచారం.దాడిలో ఆర్టీసీ బస్సు డ్రైవర్ కి గాయాలు అయ్యాయి. దీంతో పొదిలి ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ప్రవేట్ బస్సులను ఆపి డ్రైవర్ల కు వ్యతిరేకంగా ఆర్టీసీ డ్రైవర్లు ఆందోళన చేపట్టారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని విచారించారు.ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులను ఆపడానికి లేదు, ఏదైనా ఉంటే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసుకోమని ఆర్టీసీ బస్సు డ్రైవర్లపై, సిబ్బందిపై పోలీసులు దురుసుగా ప్రవర్తించటం చర్చనీయాంశమైంది.దీంతో పోలీసులకు, ఆర్టీసీ డ్రైవర్ లకు నడుమ తీవ్ర వాగ్వివాదానికి చోటు చేసుకుంది.

## లక్షలు కొట్టు... మున్సిపాలిటీ స్థలాన్ని పట్టు !



మునిసిపల్ స్థలం లో అక్రమ నిర్మాణాలు

అగ్ని న్యూస్,మార్కాపురం(అక్టోబర్ 22) : పట్టణం లోని తర్లుపాడు రోడ్డులో మున్సిపాలిటీ స్థలాల దుస్థితి ఇలా ఉంది. సంవత్సరాల క్రితం మున్సిపాలిటీ స్థలాన్ని కొందరు ఆక్రమించి ఆ స్థలాలలో చిన్న రేకుల షెడ్లను వేసి... వ్యాపారం సాగిస్తున్నారు. ఇంతవరకు బాగానే ఉన్నా... మున్సిపాలిటీ స్థలాన్ని (ప్రభుత్వ భూమిని) వేరే వ్యక్తులకు రూ. 6 లక్షల నుంచి 10 లక్షలకు విక్రయిస్తూ.. చేతులు దులుపుకుంటున్నట్లు తెలుస్తోంది. అసలు ప్రభుత్వ భూమిని ఆక్రమించడమే తప్పు అయితే,ఆ భూమిని మరొకరికి లక్షలకు అమ్మడం ? ..ఇంత వ్యాపారం జరుగుతున్నా మునిసిపల్ అధికారులు అటువైపు చూడక పోవడమేంటి అని స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.వారి మామూలు వారికి పోతున్నాయిలే..,అందుకే వారికి విషయం తెలిసిన ఇటువైపు, చూసి చూడనట్లు వెళ్తున్నారు అంటూ.. చమత్కరించుకుంటున్నారు జనం. మున్సిపాలిటీ భూమిని, మున్సిపాలిటీ హ్యాండోవర్ చేసుకొని,వారే భవనాలు నిర్మించి ప్రజలకు అద్దెకు ఇస్తే మున్సిపాలిటీ ఆదాయం వస్తుంది కదా? అధికారులు ఎందుకు ఆలోచించడం లేదో??

# మండలంలో అధ్వానంగా రోడ్లు





అగ్ని న్యూస్,గిద్దలూరు (అక్టోబర్ 22): మండలం లోని మిట్టమీదపల్లి నుంచి రాజుపేట తారు రోడ్డు అధ్వానంగా మారి గుంతల మాయంగా తయారైంది. ఈ మార్గం గుండా గిద్దలూరు రావాలంటే ఇబ్బందులకు గురవుతున్నామని రోడ్డు మార్గంలో నడవాలంటే నరకయాతన పడుతున్నామని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధించిన అధికారులు స్పందించి ఈ మార్గంలో రోడ్డు నిర్మించాలని స్థానికులు, ప్రజలు కోరుతున్నారు.

# మిల్లంపల్లి, కాశీకుంట తాండలో పొలం పిలుస్తోంది



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (అక్టోబర్ 22): మండలం లోని మిల్లంపల్లి,కాశీకుంట తాండ గ్రామల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా జిల్లా వనరుల కేంద్రం, ఒంగోలు వారి ఆధ్వర్యంలో ఆర్ కే వి వై రాఫా ఆర్ పథకము 2024-25 క్రింద రైతు సేవా కేంద్ర పరిధిలో రైతులకు వ్యవసాయ ఉద్యాన పంటలలో చేపట్టవలసిన మేలైన యాజమాన్య పద్ధతులపై శిక్షణా కార్యక్రమం నిర్వహించబడినది ఈ కార్యక్రమములో మండల వ్యవసాయ అధికారి కె. వి. శేషారెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ద్వారా అమలు జరుగుతున్న పథకాలు, ఈ పంట ప్రాముఖ్యత గురించి వివరించారు.డి. ఆర్. సి. వ్యవసాయ అధికారి వి. వి. శేషమ్మ మాట్లాడుతూ వరి, కంది, మినుము, ప్రత్తి, పొగాకు పంటలలో చేపట్టవలసిన మేలైన యాజమాన్య పద్ధతుల గురించి, జీవన ఎరువులు, జీవ శిలీంధ్ర నాశినులు, ప్రస్తుత వర్షాలకు వివిధ పంటలలో చేపట్టవలసిన యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. ఉద్యానాధికారి పి. ఆదిరెడ్డి మాట్లాడుతూ ఉద్యాన శాఖ ద్వారా అమలు జరుగుతున్న పథకాలు, పంటలలో చీడ పీడల నివారణ గురించి వివరించారు.అనంతరం వివిధ పంటలలో సమగ్ర యాజమాన్య పద్ధతుల గురించిన శిక్షణా కరదీపికను రైతులకు అందజేసారు.ఈ కార్యక్రమంలో కాశీకుంట తండా సర్పంచ్ యం.శాంతి భాయ్, మాజీ జడ్ పి టి సి యం.మంత్రు నాయక్,ఎఇఒ మాల్యాద్రి రెడ్డి , ధనేశ్వర్ నాయక్, విఎఎ స్వాతి బాయ్, ఆయా గ్రామ రైతులు పాల్గొన్నారు.

# మినీ జాబ్ మేళాకు 22 మంది ఎంపిక




అగ్ని న్యూస్,మార్కాపురం (అక్టోబర్ 22): జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని తర్లుపాడు రోడ్డులో గల పట్టు పరిశ్రమ వద్ద ఉన్న ఎస్ఎసి సెంటర్లో మినీ జాబ్ మేళా నిర్వహించారు. ఈ మేళాలో ఇన్నోవా సోర్స్ ఎస్బిఐ కార్డ్స్, నవభారత్ ఫార్టిలైజర్, కళ్యం టెక్స్టైల్స్ కంపెనీలు ఎస్ఎస్సి, ఇంటర్, ఐటిఐ ఫిట్టర్, ఎలక్ట్రీషియన్, డిగ్రీ అర్హత కలిగిన యువతి యువకులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. 82 మంది హాజరైన ఈ జాబ్ మేళాలో 22 మంది ఉద్యోగాలకు ఎంపిక అయ్యారని 12 మంది రెండవ రౌండ్ కు ఎంపిక అయ్యారని ఇంటర్వ్యూలో ఎంపికైన అభ్యర్థులకు 12,500 నుండి 20 వేల పై చిలుకు పనితీరు ఆధారంగా ఆకర్షణీయమైన ప్రోత్సాహం ఇవ్వడం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా స్కిల్ డెవలప్మెంట్ మార్కాపురం ఇన్చార్జి ఫిరోజ్ గాంధీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిమెంట్ ఆఫీసు నుండి యంగ్ ప్రొఫెషనల్ బి రమేష్ బాబు, జూనియర్ అసిస్టెంట్ వినోద్ లు పాల్గొన్నారు.

# పంట నష్టానికి పరిహారం అందేలా కృషి చేస్తాం




అగ్ని న్యూస్,మార్కాపురం (అక్టోబర్ 22): వర్షాలకు దెబ్బతిన్న పైర్లను పరిశీలించి నివేదికలు తయారు చేసి, ప్రభుత్వం ద్వారా రైతులకు న్యాయం జరిగేలా చూస్తామని మార్కాపురం ఏ.డీ.ఏ బాలాజీ నాయక్ తెలిపారు.మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం మండలంలోని జమ్మనపల్లి, కొత్తపల్లి గ్రామాల యందు ఏ.డీ.ఏ బాలాజీ నాయక్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. పొలం పిలుస్తుంది క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా ప్రత్తి పంటను పరిశీలించి,గత కొన్ని రోజులుగా కురిసిన వర్షాలకు రైతులు చేపట్టవలసిన సస్యరక్షణ చర్యల గురించి తెలియజేసారు. పంట పొలాల యందు నీరు ఉన్నట్లయితే వాటిని తొలగించి, ముఖ్యంగా ప్రత్తి, మిరప వంటి వాటిలో యూరియా 50 కె.జీ ఉపొటాష్ 30 కె.జీలు వేసుకోవాలని తెలిపారు.వర్షాల కారణంగా పూర్తిగా దెబ్బతిన్న పంట పొలాల యొక్క నివేదికలు తయారు చేసి, ప్రభుత్వానికి పంపి రైతులకు న్యాయం జరిగేలా చూస్తామని ఆయన తెలియజేసారు. ఈ కార్యక్రమంలోవీ.ఏ.యస్ అశ్విని మాట్లాడుతూ ప్రస్తుతం పశువుల యందు వచ్చు వ్యాధులు, వాటి నివారణ చర్యల గురించి రైతులకు వివరించారు. పశు సంవర్ధక శాఖ ద్వారా అమలవుతున్న పథకాల గురించి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏ.ఓదేవిరెడ్డి శ్రీనివాసులు, జమ్మనపల్లి సర్పంచ్, వెంకటేశ్వర్లు, జమ్మనపల్లి వీ.యస్.ఏ సంధ్యా, జమ్మనపల్లి, కొత్తపల్లి గ్రామ రైతులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

RK అగ్ని న్యూస్ The Power Of Truth

23 బుధవారం , అక్టోబర్ 2024

# ఎల్ఐసి ఏజెంట్ల నిరసన


నిరసన వ్యక్తం చేస్తున్న ఎల్ఐసి ఏజెంట్లు

అగ్ని న్యూస్,మార్కాపురం (అక్టోబర్ 22) :ఎల్ఐసి కార్పొరేషన్ అవలంబిస్తున్న తీరు పై మార్కాపురం ఎల్ఐసి ఏజెంట్లు మంగళవారం ఎల్ఐసి కార్యాలయం ఎదుట ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. లి యా ఫి ఏజెంట్ల అధ్యక్షులు ఏవి సుబ్బారెడ్డి మాట్లాడుతు ఆల్ ఇండియా డి ఆర్ పి, డివిజనల్ కమిటీ నిర్ణయం మేరకు నిరసన ఆందోళన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఎల్ఐసి కార్పొరేషన్ అక్టోబర్ 1 వ తేదీ నుండి ఏజెంట్లు కమిషన్ ను తగ్గించడానికి నిరసిస్తూ క్లబ్ బ్యాక్ కమిషన్ ని విరమించుకోవాలని వారు కోరారు. పాలసీ దాడులపై జీఎస్టీ ని ఎత్తివేయాలని, పాలసీదారులకు బోనస్ ను పెంచాలని, గ్రామీణ ప్రాంతాల వారికి అనుకూలంగా ఉండే విధంగా కనీస బీమా మొత్తాన్ని లక్ష రూపాయల పాలసీ ఉంచాలని వారు తెలిపారు. కార్యదర్శి ఎం సి హెచ్ అల్లూరయ్య మాట్లాడుతూ ఉదయం 9 గంటల నుండి ఐదు గంటల వరకు నిరవధిక ఆందోళన కార్యక్రమం నిర్వహించుటకు నిర్ణయించడమైనది అని తెలిపారు. ఈ ఆందోళన కార్యక్రమంలో ,లీ యాపి గౌరవ అధ్యక్షులు కేబీవీఎస్ సుబ్రహ్మణ్యం, ఇమాం సాహెబ్, ఆంజనేయులు, కొండ తిరుపతిరెడ్డి, కె వి సుబ్బారావు, సిహెచ్ వెంకటేశ్వర్లు, ఎం శంకరయ్య, డి గోవిందరెడ్డి, జెవెంకటేశ్వర్లు, ఆర్ తిరుపతయ్య యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఆధార్ క్యాంపు ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



### - ఎంపీడీవో బి శ్రీనివాసులు

అగ్ని న్యూస్,మార్కాపురం (అక్టోబర్ 22): మండల పరిధిలో ఈనెల 22 నుండి 25 వరకు నిర్వహించనున్న ఆధార్ క్యాంపులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి శ్రీనివాసులు తెలిపారు. 22 న రాయవరం 2, మాల్యవంతునిపాడు లో, 23 న పెద్దయాచవరం, కొండేపల్లి లో, 24 న రామచంద్రాపురం, నికరం పల్లి లో, 25 న పెద్ద నాగులవరం, నాయుడు పల్లి గ్రామాల లో క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో తెలిపారు.

# సైబర్ నేరాలపై స్వీయ అప్రమత్తతే శ్రీరామరక్ష


గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ అనిల్ కుమార్

### - ఎస్సై అనిల్ కుమార్

అగ్ని న్యూస్,పెద్దారవీడు(అక్టోబర్ 22) :సైబర్ మోసగాళ్లకు పెట్టుబడి మీరే అని ఎస్ఐ అనిల్ కుమార్ అన్నారు. సోషల్ మీడియా ద్వారా మోసగాళ్లు వలవేస్తారని, అప్రమత్తంగా లేకపోతే జేబులు ఖాళీ కావడం పక్కా అని ఎస్సై తెలిపారు.నేరాల పై అవగాహన పెంపొందించు కోవాల్సిన అవసరం ఉందని పెద్దారవీడు మండలం పుచ్చకాయ పల్లి గ్రామంలో పర్యటించిన ఎస్ఐ. అనిల్ కుమార్ తెలిపారు. ప్రయాణికులకు, విద్యార్థులకు, మహిళలు, గ్రామస్తులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే సందేశాలు, మెయిల్ తదితర అంశాలపై స్పందించ వద్దన్నారు. పొరపాటున సైబర్ నేరగాళ్ల చేతికి చిక్కితే వెంటనే 1930కి డయల్ చేస్తే ఖాతాను ఫ్రీజ్ చేయవచ్చున్నారు. ఆ తర్వాత ఎన్సీఆర్పీ పోర్టల్లో సైబర్ క్రైమ్ కు ఫిర్యాదు చేస్తే,పోలీసు ఠాణా సిబ్బంది స్పందించి చర్యలు తీసుకుని న్యాయ పరిష్కారం చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మానవులందరికీ భగవద్గీత పుస్తకావిష్కరణ


పుస్తకావిష్కరణ లో పాల్గొన్న ప్రతినిధులు

అగ్ని న్యూస్,ఒంగోలు(అక్టోబర్ 22) : తిరుమల తిరుపతి దేవస్థానం , హిందూ ధర్మ ప్రచార పరిషత్, స్థానిక వివిధ ధార్మిక సంస్థల ప్రతినిధుల చే డా. ఆకెళ్ళ విభీషణ శర్మ చే రచించ బడిన మానవులందరికి భగవద్గీత అనే పుస్తకావిష్కరణ మంగళవారం టిటిడి కల్యాణ మండపం నందు జరిగినది. భగవద్గీత లోని 18 అధ్యాయాల లోని విషయాలు క్రోడీకరించి సామాన్య మానవులకు ముఖ్యంగా విద్యార్థులకు భగవద్గీత సారమును అందించడమే ఈ పుస్తకం యొక్క ముఖ్య ఉద్దేశ్యం. ఉభయ రాష్ట్రాల విద్యార్థులకు ఉచితంగా ఈ పుస్తకాలను టిటిడి అందిస్తున్నది. ప్రకాశం జిల్లా కు 20,000 పుస్తకాలు పంపించడం జరిగింది. ఈ పుస్తకాలు కావలసిన పాఠశాల యాజమాన్యం, ప్రధానోపాధ్యాయులు పుస్తకాలు కావాలంటే టిటిడి కల్యాణ మండపం, సంతపేట, ఒంగోలు వద్ద నుండి కార్యాలయ సమయం లో స్కూల్ ముద్ర, సంతకం చేసి ఉచితంగా పొందవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రాధనోపాధ్యాయులు సైకం వెంకటరెడ్డి, ప్రసన్న చెన్నకేశవస్వామి దేవస్థానం మాజీ సభ్యులు పాలపర్తి లక్ష్మీనారాయణ, శ్రీగిరి గిరి ప్రదక్షిణ కమిటీ అధ్యక్షులు జంధ్యం రమణ గుప్తా, పౌర్ణమి గిరి ప్రదక్షిణ నిర్వాహకులు బొమ్మిరెడ్డి రాఘవరెడ్డి, హిందూ చైతన్య వేదిక జిల్లా సహా కన్వీనర్ దగ్గుమాటి వెంకారెడ్డి, శ్రీరామాలయం, అంబేద్కర్ నగర్ కరవది చైర్మన్ గొలిమి వేంకటేశ్వర్లు, శ్రీవారి సేవకులు మద్దు అరవిందలక్ష్మి, చీమకుర్తి శివప్రసాద్, పత్రికా ప్రతినిధి ఉబ్బా అశోక్ పుస్తకావిష్కరణ లో పాల్గొన్నారు. టిటిడి ప్రోగ్రాం అసిస్టెంట్ రావినూతల రామకృష్ణ మాట్లాడుతూ చిన్ననాటి నుండే విద్యార్థుల్లో జీవితం పట్ల అవగాహన కలిగిస్తూ మేధో వికాసాన్ని పెంపొందించి పరిపూర్ణమైన మానవునిగా ఎదగడానికి ఉపయుక్త పడే అపూర్వ గ్రంథం భగవద్గీత. అట్టి భగవద్గీత 18 అధ్యాయాల లోని శ్లోకాల సారాన్ని భావి తరాలకు అందించడమే అని తెలిపారు. మరిన్ని వివరములకు 7386662048 నెంబర్ లో సంప్రదించవలసినదిగా కోరారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# టీడీపీ సభ్యత్వంతో ప్రతి ఒక్కరికి భరోసా



## - రూ. 5 లక్షల ప్రమాద బీమా

## - నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ ఎరిక్షన్ బాబు

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (అక్టోబర్ 22): పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఈ నెల 26 నుండి జరగబోయే సభ్యత్వ నమోదు డ్రైవ్ గురించి మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ముఖ్య అతిధులుగా హాజరై మాట్లాడుతూ 100 రూపాయలతో సభ్యత్వం తీసుకుంటే 5 లక్షల రూపాయల ప్రమాద బీమా వర్తిస్తుందని, అలాగే 10 వేల రూపాయలను మట్టి ఖర్చుల కింద తెలుగుదేశం పార్టీ అందిస్తుందని తెలిపారు. ప్రతి ఒక్క టీడీపీ కార్యకర్త వారి కుటుంబ సభ్యులకు ఈ సభ్యత్వం తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు షేక్ మాబు, బూత్, యూనిట్, క్లస్టర్ ఇంచార్జ్ లకు సభ్యత్వ నమోదు, లాభాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో 5 మండలాల టీడీపీ అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ్ లు, టీడీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిరుపేద వృద్ధురాలి గూటి కోసం పట్ట బహుకరణ



అగ్నిన్యూస్,మార్కాపురం(అక్టోబర్22): మండలంలోని గజ్జలకొండ గ్రామంలో నివసిస్తున్న జమ్మలమూడి బాలనాగమ్మ అనే వృద్ధురాలు ఏర్పరచుకున్న రేకుల షెడ్డు గత కొన్ని రోజులుగా వర్షాల కారణంగా తడిసిపోయి పడుకోవడానికి కూడా వీలు లేకుండా రంధ్రాలు ఏర్పడి వర్షం నీరు కారు తుండడంతో చేసేది ఏమీ లేక సహాయం చేయమని కోరింది. దీంతో వెంటనే స్పందించిన దాత ఎల్లంపల్లి సుబ్బారావు( జై కిసాన్ న్యూస్ రిపోర్టర్) ఆర్థిక సహకారంతో బాలనాగమ్మ గృహానికి దగ్గరుండి పట్ట వేయించి వసతి కల్పించారు. ఈ సందర్భంగా బాలనాగమ్మ దాత సుబ్బారావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ మహోన్నతమైన సేవా కార్యక్రమంలో ఎల్లంపల్లి సుబ్బారావు (జై కిసాన్ న్యూస్ రిపోర్టర్), హోంగార్డు చెన్నుపల్లి కాశయ్య లు పాల్గొన్నారు. ఇటువంటి నిరుపేద పేద ప్రజలకు ఆర్థిక సహాయం అందచేయాలన్నచో 9603580633 నెంబర్ ని సంప్రదించాలని వారు కోరారు.




## చిన్న దోర్నాల..జమ్మి దోర్నాల లో పొలం పిలుస్తుంది కార్యక్రమం




అగ్ని న్యూస్,పెద్ద దోర్నాల (అక్టోబర్ 22):దోర్నాల మండలం లోని చిన్న దోర్నాల, జమ్మి దోర్నాల గ్రామాలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం.పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ ముందుగా గ్రామం లో సాగు చేసిన కంది, పొగాకు, ప్రత్తి, మిరప పంటలను క్షేత్ర సందర్శన చేసి రైతులకు పంటల పైన అవగాహన కల్పించారు.రబి కాలంలో అరు తడి పంటలైన మినుము, శనగ, జొన్న, రాగులు పంటలు సాగు చేయాలనీ,అలాగే ప్రస్తుతం కంది పంట లో ఆకు గూడు పురుగు ఆశించి నట్లు గమనించడం జరిగిందన్నారు. ఈ ఆకు చుట్టు పురుగు నివారణకు 5% వేప గింజల కాషాయం 5యం. ఎల్.ఒక లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలనీ రైతులకు తెలియజేసారు.వ్యవసాయ శాఖ ద్వారా 25% రాయి తి పై శనగ విత్తనాలు, రైతు సేవా కేంద్రం ద్వారా యూరియా, 14:35:14,28:28 ఎరువులు కూడా పంపిణి పంపిణి చేస్తున్నారని కావలసిన రైతులు సంబందించిన రైతు సేవా కేంద్రం నందు నమోదు చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎం. ఎల్. ఏ.ఓ వెంకటేశ్వర్లు, వి. ఏ. ఏ.రాజేంద్ర ప్రసాద్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## సమస్యల పై దృష్టి సారించాలని అధికారులను కలిసిన బిజెపి నాయకులు




అగ్ని న్యూస్,పెద్దారవీడు (అక్టోబర్ 22): మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఎంపీడీవో జాన్ సుందర్ రావును, పెద్దారవీడు రెవిన్యూ అధికారి శైలేందర్ కుమార్ లను వారి కార్యాలయంలో భారతీయ జనతా యువ మోర్చా రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ జీవీ రెడ్డి మంగళవారం కలిశారు. ఆయన తో పాటు జిల్లా కార్యదర్శి రామకృష్ణ, మండల అధ్యక్షులు పాలంకయ్య తదితరులు అధికారులను కలిసి శాలువాలతో సన్మానించారు. అనంతరం మండలంలో పలు గ్రామాల్లో నెలకొన్న సమస్యలు వారికి వివరించారు. దీంతో పాటు గ్రామాలలో రోడ్డు లేక ప్రజలు తీరం స్థాయిలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాటిపైన కూడా ఎంపీడీవో ప్రత్యేక దృష్టి సాధించి గ్రామాలలో అభివృద్ధి చేయాలని సూచించారు. మండలంలో అధిక సంఖ్యలో రెవిన్యూ సమస్యలతో ప్రజలు మండల రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారని వారి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి వారి సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని తహసిల్దార్ ను బిజెపియువమోర్చా రాష్ట్ర నాయకులు జీవి రెడ్డి కోరారు. ఈ సందర్భంగా మండల స్థాయి అధికారులు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కరించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తామని గ్రామాలలో ఏవైనా సమస్యలు ఉంటే నిత్యం మండలం లోనిప్రజలకు అందుబాటులోకి సేవ చేయడమే మా ప్రధాన లక్ష్యమన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా వచ్చి మండలస్థాయి అధికారులును కలిసి వారికి సమస్యలు చెప్పుకోవచ్చని వారు సూచించారు. ఈ నేపథ్యంలోనే ఏపీఎం కృపమ్మ ను కలిశారు. మండలంలోని కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న పి యం ఈ జి పీ, పి యం ఎఫ్ యం ఈ పథకాలపై స్పష్టంగా అవగాహన కల్పించి అర్హులైన ప్రతి ఒక్కరికి మన పథకాలు అందించాలని కృపమ్మకు తెలియజేశారు, గ్రామాలలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు తెలియక ప్రజలకు అర్థం కాని పరిస్థితిగా మారిందని తప్పనిసరిగా ఏపీఎం వెలుగు డిపార్ట్మెంట్ వారు కేంద్రం నుంచి వచ్చే సబ్సిడీ పథకాలను గ్రామస్థాయిలో అవగాహన కల్పించాలని ఎపియం కృపమ్మను కోరారు.



# తప్పుల తడకలుగా రీ సర్వే.. ఇబ్బంది పడుతున్న రైతులు





**- గ్రామ సభలతో సమస్యలు తీరుతాయా ?**

**- బ్యాంకులలో రుణాలు అందక ఆవేదనలో రైతన్నలు**

అగ్ని న్యూస్,తర్లుపాడు (అక్టోబర్ 22): మండలం లోని కారుమనుపల్లి గ్రామంలో మండల తహసిల్దార్ యు విజయ భాస్కర్ ఆధ్వర్యంలో రీ సర్వేలపై మార్పుల చేర్పులకు గ్రామ సభ నిర్వహించారు. ఈ గ్రామ సభలో 857 ఎకరాల విస్తీర్ణంలో రిసర్వే నిర్వహించగా 58 మంది రైతుల పొలాలను గతంలో సర్వే చేశారు. కానీ చేసిన ప్రతి పొలానికి సర్వే నెంబర్లు తప్పిదాలు, విస్తీర్ణంలో కొలతలలో హెచ్చు తగ్గులతో ఒక రైతు పేరుమీదఉన్న పొలాన్ని మరొక రైతు పేరు మీదకుమార్చి రైతులకు రీ సర్వే పెను భారంగా మారింది. గతంలో ఎంతో అట్టహాసంగా మండలంలోనే కారుమను పల్లె గ్రామాన్ని రీ సర్వే చేసేందుకు పైలెట్ ప్రాజెక్టుగా నిర్వహించినప్పటికీ అప్పటి రెవెన్యూ అధికారులు సరైన విధంగా రి సర్వే నిర్వహించలేదని పలువురు రైతులు గ్రామసభలో ఆవేదన వ్యక్తం వ్యక్తపరిచారు. మరి కొంతమంది రైతులు మాత్రం సరైన విధంగా మా భూములకు మాకు రి సర్వే నిర్వహించి సరైన విధివిధానాలను చూపాలంటూ రెవెన్యూ అధికారులను నిలదీశారు. మరోపక్క రీ సర్వే చేసిన పాసు పుస్తకాలను బ్యాంకులో రుణం పొందాలంటే 2 ఎకరాలం ఉన్న పొలం 0.30 సెంట్లు ఎక్కడంతో బ్యాంకులలో రుణాలు ఇవ్వడం లేదని, ఒకరి పాసు పుస్తకంలో లబ్ధిదారుడు మగ మనిషి ఫోటో లేకుండా ఇంకెవరో ఆడమనిషి ఫోటో తో పాస్ బుక్ వచ్చిందని, ఉండాల్సిన భూమి లేకుండా ఆధనంగా భూమి ఆన్లైన్ లో ఉందని, ఇంకొందరి రైతుల పేరు మీద ఉన్న భూములకు ఆన్లైన్ ఈ పాస్ బుక్స్ రాలేదని తహసీల్దార్ నీ ప్రశ్నించారు. అదేవిధంగా ఈ క్రాప్ కూడా చేయలేని పరిస్థితి నెలకొంది అని అన్నారు. అధిక తుఫాన్ వర్షాలతో ఇటీవల వేసిన పంటలన్నీ కూడా పూర్తిగా నష్టం జరిగి లక్షల రూపాయల పెట్టుబడితో కుటుంబం అంతా అప్పుల ఊబిలో కూరుకున్నామని, ఇకనైనా ఉన్నతాధికారులు చొరవ తీసుకొని సమగ్రమైన రీ సర్వేలతో మా రైతుల పొలాలను మాకు ఇప్పించేలా పని చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ జాయింట్ ఎల్పీఎం సమస్యలకు సంబంధించి 19 అర్జీలు, విస్తీర్ణ తేడాలకు సంబంధించి 34 అర్జీలు,ముటేషన్ కు సంబంధించి రెండు అర్జీలు, ఫోటో కరప్షన్ కు సంబంధించి ఒక అర్జీ,పేరు తప్పిదాలకు సంబంధించి ఒక అర్జీ వచ్చిందని,విస్తీర్ణం తేడా విషయంలో పట్టాదార్ పాస్ పుస్తకంలో గల విస్తీర్ణం భూమి మీద గల విస్తీర్ణంలు తేడాలు ఉన్నట్లయితే ఇరువురికి నోటీసులు జారీ చేసి రికార్డులు పరిశీలించి ఎవరు భూమి వారికి ఆన్లైన్లో ఎక్కించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ శ్రీవాణి, విలేజ్ సర్వేయర్ శ్రీనివాసులు, వీఆర్వో నాగరాజ కుమారి, సర్వేయర్లు మస్తాన్, రవళి, రవీంద్ర, నాగేశ్వరావు, విష్ణు, వీఆర్ఏ రఫీ, రైతులు తదితరులు పాల్గొన్నారు.



మా భూమిని మాకు ఆన్లైన్ లో ఎక్కించండి-
రైతు రాయ ఈశ్వర్ రెడ్డి

తర్లుపాడు మండలం కారుమానుపల్లి గ్రామం లో 38/1,3/18 సర్వే నంబర్లలో 2.40 సెంట్ల భూమిలో 0.30 సెంట్ల భూమి ఆన్లైన్ లో ఉండి ఈ పాస్ బుక్ వచ్చింది. మిగతా 2.10 సెంట్ల భూమికోసం 2 సంవత్సరాలుగా గ్రామ సభలలో తహసీల్దార్ కార్యాలయంలో ఎన్ని సార్లు పిర్యాదు చేసిన సవరణ చేసిన దాఖలాలు లేవు. 0.30 సెంట్ల భూమితో బ్యాంకు కు పోతే లోన్ ఇచ్చే నాథుడే లేదు.



ఆన్లైన్ లో మా భూమి కనిపించటం లేదు

మండలం లోని కారుమానుపల్లి గ్రామం లో గల 11/1, 11/2 సర్వే నంబర్ల లో మా నాన్న నడిపి వెంకట సుబ్బయ్య పేరు మీద 3. 75 సెంట్ల భూమిలో 3 ఎకరాలు ఆన్లైన్ లో చూపిస్తుంది 0.75 సెంట్ల భూమి రీ సర్వే తర్వాత కనిపించటం లేదని అంతే కాకుండ 45/1 సర్వే నంబర్ లో 2.25 సెంట్ల భూమి అసలు ఆన్లైన్ కనిపించటం లేదు అని ఆవేదన వ్యక్తం చేశారు.



ఆన్ లైన్ లో అన్ని తప్పులే
– దేవిరెడ్డి రమణారెడ్డి

కారుమానుపల్లి గ్రామంలో సర్వే నంబర్ 72 లో 1.50 సెంట్లు భూమి ఆన్లైన్ లో చూపించక పోగా, పాస్ బుక్ కూడా రాలేదు. తహసీల్దార్ చొరవ చూపించి పాస్ బుక్ ఆన్లైన్ లో వచ్చేలా చూడాలి.

తహసీల్దార్ వివరణ..

తర్లుపాడు మండలం కారుమాను పల్లి గ్రామం లో 857 ఎకరాలలో రీ సర్వే లో ఒకరి కి పొలం ఎక్కువగా, ఇంకొకరికి తక్కువగా ఆన్లైన్ లో ఎక్కయని, కొందరికి పాస్ బుక్ రాలేదని మంగళవారం నిర్వహించిన గ్రామ సభలో అర్జీలు వచ్చాయని వాటిని అన్నిటిని పరిష్కరిస్తామని తెలిపారు.

# ఆ ఊరికి వెళ్తున్నారా జర జాగ్రత్త గా !



అగ్ని న్యూస్,గిద్దలూరు (అక్టోబర్ 22): నగర పంచాయతీ పరిధిలోని కొండపేట అండర్ రైల్వే బ్రిడ్జి నుంచి పాముల పల్లె వరకూ వెళ్లే దారిలో రోడ్లన్నీ అధ్వాన్నంగా, గుంతల మయంగా మారాయి. ఈ మార్గం గుండా వెళ్లాలంటే టూ వీలర్ వాహనాలు కూడా కిందపడి గాయాలు పాలైన సందర్భాలు కూడా ఉన్నాయి. ఎవరైనా గిద్దలూరు నుంచి పాముల పల్లె కు ఆ మార్గం వెళ్లాలంటే జర జాగ్రత్తగా వెళ్లాలని ఆ ప్రాంత ప్రజలు తెలియపరుస్తున్నారు.

# అధికారులు సమస్యలపై దృష్టి సారించి పరిష్కరించాలి



**- జడ్పీ సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే ముత్తుముల**

అగ్ని న్యూస్,గిద్దలూరు (అక్టోబర్ 22): గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో సమస్యలపై అధికారులు దృష్టి సారించి పరిష్కరించాలని జిల్లా జడ్పీ సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి సూచించారు. ఈ సందర్భంగా ఆయన పలు సమస్యలపై అధికారులతో చర్చించారు. వాటిలో గత ప్రభుత్వంలో కాంట్రాక్టర్ నాణ్యత లోపంతో ఆసుపత్రి నిర్మాణం చేపట్టారని, దీంతో చిన్నపాటి వర్షానికి నూతనంగా నిర్మించిన గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రి వర్షానికి లీక్ అవుతుండడంతో రోగులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఆ కాంట్రాకర్ పై అధికారులు చర్యలు తీసుకోవాలని, అదే కాంట్రాక్టర్ తో ఆసుపత్రి మరమ్మతులు చేపట్టాలని సూచించారు. జిల్లా కలెక్టర్ కుడా ఆసుపత్రిని సందర్శించినా ఎటువంటి మార్పు లేదని తెలిపారు. గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రస్తుత అంబులెన్సు డ్రైవర్ రెండు నెలలో రిటైర్ అవుతున్నారని అంబులెన్సుకి కొత్త గా డ్రైవర్ కేటాయించాలని, అంతేగాక ప్రభుత్వ ఆసుపత్రిలో రక్త కొరత ఉందని అధికారులు దృష్టి సారించి ఆసుపత్రిలో రక్త నిల్వలు పెంచేలా కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. మరో మత్తు డాక్టర్ ని గిద్దలూరు ఆసుపత్రికి కేటాయించాలని, ఆసుపత్రిలో వైద్యుల కొరత ఉందని డిప్యుటీషన్ పై వెళ్లిన వైద్యులను మళ్ళీ గిద్దలూరు లో విధులు నిర్వహించే విదంగా అధికారులు చూడాలని కోరారు.

తక్కువ పెట్టుబడి.
ఎక్కువ భూమి..
అత్యధిక ఆదాయం...

V GROW DEVELOPERS

సిరి క్షేత్రం

ఎర్ర చందనం వ్యవసాయ భూములు

మన మార్కాపురం వాసులచే ప్రారంభించబడిన
మొట్ట మొదటి రెడ్ శాండిల్ వెంచర్స్ కంపనీ

60 ఎకరాల విస్తీర్ణంలో

కేవలం 746/- కే గజం

సిరి క్షేత్రం
లో పెట్టుబడి తో..
మీ పిల్లల భవిష్యత్తు కు
బంగారు బాటలు వేయండి





కంపెనీ డైరెక్టర్స్
మేడం సత్యనారాయణ
దొంతిరెడ్డి వెంకటరెడ్డి
జవ్వాజి సాయికృష్ణ

మరింత సమాచారం కొరకు సంప్రదించండి
+91 9111 822 822

Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)